నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం | 30 డిసెంబర్ 2025
పేజీలు 8




# పాపం అన్నమయ్య

## అన్నమయ్యతో ఆటలాడుతున్న పాలకులు



- వైసీపీ ప్రభుత్వం రాయచోటిలో,
- కూటమి ప్రభుత్వం మదనపల్లిలో
- పుట్టిన నెల కడపలో మూడు ముక్కలుగా అన్నమయ్య జిల్లా
- భవిష్యత్తుపై మల్లగుల్లాలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పాపం అన్నమయ్య అంటూ సోషల్ మీడియాలో జోరుగా నెటిజెన్లు పోస్టులు పెడుతున్నారు. వెంకటేశ్వర స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన నాయకులలో దేవదేవున్నే ఒప్పించిన ఈ అన్నమయ్య పాలకులను మాత్రం ఒప్పించలేక ప్రభుత్వం మారినప్పుడల్లా ప్రాంతాలు మారుతూ తన పేరు మీద ఉన్న జిల్లా మూడు ముక్కలై సంబంధం లేని ప్రాంతంకు మరోసారి తన పేరు పాలకులు పెట్టడంపై సర్వత్ర ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి పాలనలో రాయచోటిని జిల్లా కేంద్రంగా చేసి అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టడం పైనే అన్నమయ్య పుట్టిన నేలకు అన్యాయం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఇప్పుడు అన్నమయ్య పుట్టిన నేలను కడప జిల్లాలో కలిపి, కొత్తగా ఏర్పడిన మదనపల్లి జిల్లాకు అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టడం చూసి అన్నమయ్యను ఇంకెన్ని ప్రాంతాలకు తిప్పుతారో అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా విభజనలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అన్నమయ్య జిల్లాలో ఉన్న మూడు నియోజకవర్గాలను మూడు జిల్లాలలో కలపడం పట్ల అనుకూలం కంటే వ్యతిరేకత ఎక్కువ వినిపిస్తుంది. మరి అన్ని ఆలోచించే ఈ నిర?యం తీసుకుందామని చెబుతున్న పాలకులు. మరి అన్నమయ్య పుట్టిన గడ్డను కడప జిల్లాలో కలిపి వేరొక జిల్లాకు అన్నమయ్య జిల్లా పేరు పెట్టడంపై ఇస్తున్న సమాధానాలు కూడా విచిత్రంగా ఉన్నాయని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

### మూడు ముక్కలైన అన్నమయ్య జిల్లా

జిల్లాలు విభజన చేస్తున్నారంటే ఎక్కడైనా పరిపాలనా సౌలభ్యం కోసం చేస్తున్నారని చెప్తున్నారు. అయితే అన్నమయ్య జిల్లాలో మదనపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత మిగిలిన మూడు జిల్లాలను మూడు ప్రాంతాలలో ఉన్న జిల్లాలకు కలిపేయడం పట్ల కొందరికి బాగానే ఉన్నా చాలామంది మాత్రం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాయచోటి ప్రజలు తమ జిల్లా కేంద్రాన్ని రద్దుచేసి మదనపల్లిలో కలపడం పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అలాగే రైల్వే కోడూరు నియోజకవర్గం ను తిరుపతిలో కలపడం పట్ల కొంతమంది హర్షం వ్యక్తం చేస్తుంటే కొన్ని మండలాల ప్రజలు మాత్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రాజంపేట నియోజకవర్గం ను కడపలో కలపడంతో రాయచోటి వద్దు రాజంపేట ముద్దు లేదంటే పూర్వపు జిల్లాలో కలపాలన్న డిమాండ్ ను ఆసరాగా చేసుకుని పాలకులు మాత్రం రాజంపేటను కడపలో కలిపేశారు. అయితే ఎన్నో ఏళ్లగా అన్నదమ్ములుగా ఉన్న ప్రాంతాలను విభజించడం పట్ల చాలామంది ప్రజలు ఏం మాట్లాడాలో అర్థం కాక అయోమయంలో పడిపోయారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో చాలా మండలాల ప్రజలు తమను తిరుపతిలో కలపడంతో ఇంకా ఏ పని కావాలన్నా తిరుపతికి వెళ్లాల్సిన పరిస్థితి రావడం, ఇన్నాళ్లు ఉమ్మడి కడప జిల్లాతో అనుబంధం పెంచుకున్న వీరికి తమను కడప జిల్లాలో అయినా కలపాలని కొన్ని మండలాల ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నారు. రాజంపేట ప్రజలు మాత్రం తమకు జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ ప్రస్తుతం కడప జిల్లాలో కలపడం పట్ల కొంచెం ఇష్టంగా నే కనిపిస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు. ఇక జిల్లా కేంద్రంగా మొన్నటి వరకు అన్నమయ్యకు అడ్డాగా ఉన్న రాయచోటికి ఆ స్థాయిని తీసేసి మదనపల్లి లో కలపడం పట్ల అక్కడి ప్రజలతో పాటు నాయకులు కూడా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అయితే ప్రభుత్వం ఏ ఆలోచనతో ఎవరి

మిగతా 2లో

## రాజంపేట నియోజకవర్గం

# కడప జిల్లాలో విలీనం

**-చమర్తి జగన్మోహన్ రాజు కృషికి దక్కిన ఫలితం**

**-నియోజకవర్గ భవిష్యత్తును మార్చిన తెలుగుదేశం ఇన్చార్జ్ నిబద్ధత**

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గానికి పరిపాలనా పరంగా ఎదురవుతున్న అనేక ఇబ్బందులను గుర్తించిన చమర్తి జగన్మోహన్ రాజు, ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాలు కడప జిల్లాలో భాగం కావాలన్న ప్రజల డిమాండ్‌ను, అలాగే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేస్తే పరిపాలన మరింత సులభతరం అవుతుందన్న అంశాన్ని ప్రభుత్వ దృష్టికి పదే పదే తీసుకెళ్లారు. భౌగోళిక సమీపం, పరిపాలనా సౌలభ్యం, ప్రజల ప్రయాణ వ్యయాల తగ్గింపు, విద్య, వైద్యం, రెవెన్యూ సేవల్లో వేగం వంటి అంశాలను స్పష్టమైన ఆధారాలతో ప్రభుత్వానికి వివరించిన ఫలితంగానే ఈ చారిత్రక నిర?యం సాధ్యమైందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.



చమర్తి జగన్ మోహన్ రాజు
రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్

### అన్నమయ్య జిల్లా కేంద్రంపై చివరి వరకు ప్రయత్నం

ఈ సందరరేగా, రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో చమర్తి జగన్మోహన్ రాజు గారు తన శక్తి వంచన లేకుండా క ృషి చేసిన విషయాన్ని కూడా ప్రజలు గుర్తు చేస్తున్నారు. పరిపాలనా అవసరాలు, ప్రజల సౌకర్యాలు, భౌగోళిక అనుకూలతలను దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ అంశాన్ని ప్రభుత్వం ముందు గట్టిగా ఉంచారు.అయితే, అనివార్య పరిస్థితుల కారణంగా అన్నమయ్య జిల్లా ఉనికే లేకుండా పోవడంతో, రాజంపేటకు జిల్లా కేంద్ర హెూదా దక్కలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో, గతంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి కంటే కడప జిల్లా రాజంపేట నియోజకవర్గానికి బెటర్‌ఆప్షన్ అన్న అభిప్రా యం ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోంది. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలో చేర్చడంతో పాటు,

మిగతా 2లో

# పంతగాని "పంతం" నెరవేరిందోచ్

**-ఆనాటి డిమాండ్ నేడు సాకారం**

**-2022లో నిరాహార దీక్షను భగ్నం చేసిన వైకాపా ప్రభుత్వం**

**-ఆనాడే ఉంటే రాజంపేట లేదంటే తిరుపతి జిల్లాలో అంటూ నిరాహార దీక్ష**

**-ప్రభుత్వం రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపడంపై పంతగాని హర్షం**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కొందరు వ్యక్తులు పంతం పట్టి న్యాయమైన డిమాండ్ కోసం పోరాడితే అది ఆరోజు కాకపోయినా ఏదో ఒకరోజు ఫలితం ఇస్తుందనే వాదనకు బలం చేకూరుస్తూ 2022 వ సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం రాయచోటి జిల్లా కేంద్రంగా చేసినప్పుడు, రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని లేదంటే రైల్వే కోడూరు తిరుపతిలో కలపాలని టిడిపి రాష్ట్ర సాంస్క ృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ చేసిన డిమాండ్, దీక్ష ఆరోజు వైకాపా ప్రభుత్వం భగ్నం చేసినా నేడు జిల్లా విభజనలో భాగంగా కూటమి ప్రభుత్వం రైల్వే కోడూరు తిరుపతి జిల్లాలో కలపడంతో తన పంతం నెరవేరినట్లు పంతగాని హర్షం వ్యక్తం చేశారు.తాము రాజంపేట జిల్లా కేంద్రంగా కోరుకున్నాము కానీ ఇతర ప్రాంతాలను కాదని,వైసిపి ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుండా రాయచోటి జిల్లాని కేంద్రంగా చేయడం పట్ల ఆనాడే ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా తమ స్వగృహంలో చేపట్టిన నిరాహార దీక్షను కూడా వైసిపి ప్రభుత్వం పోలీసులు ద్వారా భగ్నంచేశారు. అయితే ప్రస్తుత జిల్లా విభజనలో కూడా రాజంపేట జిల్లా



మిగతా 2లో



## సిద్ధవటం కడప జిల్లాలో విలీనంపై సంబరాలు

-స్వీట్లు పంచుకున్న మండల జేఏసీ నేతలు

-ఇది ప్రజా విజయం -ప్రజా సమస్యలపై జేఏసీ కొనసాగుతుంది



**సిద్ధవటం, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సిద్ధవటంలో ప్రజల మనోభావాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యం పై మండల కేంద్రమైన సిద్ధవటంలో సోమవారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోవిలీనం చేపట్టడంపై కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మండల జేఏసీ కార్యవర్గ సభ్యుడు బండారు రాజగోపాలయ్య మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మండల జేఏసీ ఏర్పాటు,చేసి సిద్దవటం , భాకరాపేట, మాధవరం, గ్రామాల్లో 12 రోజులుకు పైగా రిలే నిరాహార దీక్షలు చలో కలెక్టరేట్ వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజల మనోభావాలు గుర్తించిన అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపడంతో అన్నమయ్య జిల్లా రాయచోటిలో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల గెజిట్ నోటిఫికేషన్ రద్దుచేసి కడప జిల్లాలో విలీనం చేయడం సంతోషకరమని ప్రజలు, అధికారులు, డ్వాక్రా మహిళలు ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఒక్కరూ సహకరించడం పట్ల ఈరోజు విజయం సాధించామని తెలిపారు ప్రజా సమస్యలపై మండల జేఏసీ పార్టీలకు అతీతంగా ఇలాగే కొనసాగుతుందని ఒకప్పుడు జిల్లా కేంద్రంగా పరిపాలన చేసిన సిద్ధవటం అభివృద్ధి నోచుకోలేదని రాత్రి వేళలో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న ఫారెస్ట్ చెక్పోస్ట్ తొలగింపు కొరకై ప్రజా ఉద్యమాలు చేపడతామని బస్టాండ్ లో మహిళలకు టాయిలెట్ గదులు లేక ఇబ్బంది పడుతున్నారని మండల జేఏసీ తరఫున నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు ప్రజా సమస్యలపై మండల జేఏసీ కార్యాలయం సిద్దవటంలో ఏర్పాటు చేస్తామని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు అనంతరం మండల తాసిల్దార్ తిరుమల బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నేతలు, విద్యాసంస్థల అధినేతలు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పత్రికా మీడియా విలేకరులకు ధన్యవాదాలు తెలిపిన జేఏసీ పత్రికా మీడియా ప్రతినిధులు ప్రజల మనోభావాలు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మండల సాధన కొరకై కృషి చేశారని పత్రికా మీడియా రంగానికి మండల జేఏసీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కల్తీ మద్యం నిందితులకు మరో 14 రోజులు రిమాండ్



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** ములకలచెరువు కల్తీ మద్యం కేసులో రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఏ1 ముద్దాయి జనార్దన్ రావు తోపాటు మరో నలుగురిని ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లె కోర్టుకు హాజరు పరిచారు. కల్తీ మద్యం కేసులో నిందితులుగా ఉన్న ఏ1 జనార్దన్ రావు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, రమేష్ బాబు, అల్లా బక్షు లను విచారణ నిమిత్తం ఎక్సైజ్ పోలీసులు మదనపల్లి సబ్ జైలు నుండి మూడు రోజులు కష్టడి కి తీసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. సోమవారం మధ్యాహ్నం నిందితులకు పోలీస్ కస్టడీ ముగియడంతో తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎక్సైజ్ పోలీసులు పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య హాజరుపరిచారు. జె సి జె కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ నిందితులకు 14 రోజులు రిమాండ్ చెప్పడంతో వారిని రిమాండ్ నిమిత్తం మదనపల్లి సబ్ జైలుకు తరలించారు.

## పాపం "అన్నమయ్య"

**(మొదటి పేజీ తరువాయి)** అభిప్రాయాలతో ఈ విభజన చేసిందో తెలియదు కానీ అన్నమయ్య జిల్లాలో మాత్రం మూడు మొక్కలు చేసి మూడు జిల్లాలకు పంచేసింది అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ చర్యల వల్ల అటు పాలనాపరంగా, ఇటు రాజకీయంగా ఎటువంటి ఫలితాలు వస్తాయో తెలియదు కానీ చాలామంది ప్రజలలో మాత్రం పూర్తి అయోమయం నెలకొని ఉంది. ఎందుకంటే ఒక్కొక్క నియోజకవర్గాన్ని ఒక్కొక్క జిల్లాలో కలపడం వలన గతంలో అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేసిన సమయంలో జరిగిన అయోమయ పరిస్థితిని ఇప్పుడు మూడు నియోజకవర్గాల ప్రజలకు కూడా ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు మాత్రం ఈ విభజనపై సంబరాలు చేసుకుంటున్నారు గానీ భవిష్యత్తు కొత్త జిల్లాలో ఎలా ఉంటుందో అని ఆందోళన మాత్రం చాలామందికి ఉందనేది సత్యం. మొత్తానికి అన్నమయ్య పుట్టిన గడ్డ రాజంపేటకు జిల్లా కేంద్రం లేకపోయినా రాయచోటి జిల్లా చేసి వైసిపి ప్రభుత్వం అన్నమయ్య గొంతు కోస్తే అన్నమాచార్యుల బాటకు నెలవు అయిన రాజంపేట ను కడపలో, రైల్వే కోడూరు తిరుపతిలో కలిపి ప్రజలను మాత్రం ప్రభుత్వం అయోమయానికి గురిచేసింది అన్నది చాలామంది ప్రజలు వ్యాఖ్యానిస్తున్న మాట.

### కొంచెం ఇష్టం కొంచెం కష్టం,,

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అన్నమయ్య జిల్లాలు మాత్రం మూడు జిల్లాల్లో కలపడం పట్ల కొందరు హర్షం వ్యక్తం చేస్తుంటే మరుకొందరు మాత్రం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాయచోటి నియోజకవర్గం ప్రజలు మాత్రం ప్రభుత్వ చర్య పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీనికి తోడు రైల్వేకోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో కొందరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే పుల్లంపేట పెనగలూరు ప్రజలు మాత్రం కొంచెం కష్టంగానే ఫీల్ అవుతున్నారు. ఇక రాజంపేట ప్రజలు మాత్రం జిల్లా కేంద్రం ఇవ్వలేదు కానీ కడప జిల్లాలో కలపడం పట్ల సానుకూలంగా ఉన్నారు. ఇలా ఒకటేమిటి రాయచోటి నియోజకవర్గం లోని రామాపురం, లక్కిరెడ్డిపల్లి ప్రజలు తమను కడప జిల్లాలో కలపాలని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎటు చూసినా జిల్లా విభజన అంశం గతంలో వైసీపీలో జరిగిన దానికంటే కూటమి ప్రభుత్వంలో జరిగిన విభజనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి చూడాలి కూటమికి మేలు జరుగుతుందో కీడు జరుగుతుందా. మొత్తానికి విభజన తర్వాత ఆయన ప్రతి మండల ప్రజల అభిప్రాయాలను సమావేశాల ద్వారా తెలుసుకొని కనీసం ఇబ్బందులు ఉన్న మండలాల నైనా ఇబ్బందులు లేని ప్రాంతాలలో కలిపే ప్రయత్నం చేస్తే ప్రజలకు కొంచమైన మేలు చేసిన వారు అవుతారు. మొత్తానికి అన్నమయ్యను వైసిపి వారు రాయచోటికి పంపితే కూటమి ప్రభుత్వం మదనపల్లికి పంపిందనీ పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## పంతగాని "పంతం" నెరవేరిందోచ్

**(మొదటి పేజీ తరువాయి)** కేంద్రం చేయాలని అలా లేని పక్షంలో తిరుపతిలో రైల్వే కోడూరు ను కలపాలని ప్రభుత్వ పెద్దలకు కూడా తన వాదనను వినిపించి, అందుకు ప్రజాభిప్రాయంతోపాటు, భవిష్యత్తు తరాలకు జరిగే మంచిని కూడా తెలియజేయడం, దీనికి తోడు రాజంపేట జిల్లా కేంద్రంగా చేసే పరిస్థితి లేకపోవడంతో రైల్వే కోడూరు ను తిరుపతి జిల్లాలో కలపాలన్న డిమాండ్ ను ప్రభుత్వం పరిశీలించి ప్రభుత్వం ప్రకటించడం పట్ల దాదాపు ఇదే డిమాండ్ పై అన్నమయ్య జిల్లా ఏర్పడిన దగ్గర నుండి డిమాండ్ చేస్తున్న పంతగాని నరసింహ ప్రసాద్ పంతం నెరవేరినట్లు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష నేతగా ఆనాడు చేసిన పోరాటం నేడు ఫలితం ఇవ్వడం పట్ల పంతగాని కూడా హర్షం వ్యక్తం చేశారు.

### రైల్వే కోడూరు ప్రజలకు మేలే జరుగుతుంది,,,

రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడం వలన రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు మేలే జరుగుతుందని, కొన్ని మండలాల ప్రజలకు ఇబ్బందులు ఉన్న తప్పనిసరిగా భవిష్యత్తులో నిరుద్యోగులకు గాని, వ్యాపారులకు గాని, రాజకీయంగా గాని మంచి జరుగుతుందని, తాము ఏ ప్రాంతానికి వ్యతిరేకం కాదని, న్యాయంగా రాజంపేట జిల్లా కేంద్రం చేస్తే తమకు అభ్యంతరం లేదని, అలాకాని పరిస్థితుల్లో తిరుపతికి దగ్గరగా నిత్యం తిరుపతితో అనుబంధం ఉన్న రైల్వే కోడూరు ప్రజలను తిరుపతి జిల్లాలో కలపాలని గతంతో పాటు ప్రస్తుతం కూడా తమ డిమాండ్ చేశామని అందుకు ప్రభుత్వం ఆలోచించి మంచి నిర?యం తీసుకుందని, రైల్వే కోడూరు ప్రజల భవిష్యత్తు కోసం మంచి నిర?యం తీసుకుంది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఇతర కూటమి నాయకులకు, జిల్లా విభజన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి వచ్చిన ప్రతి ఒక్కరికి తిరుపతి జిల్లాలో న్యాయం జరిగేలా తప్పనిసరిగా తమ శక్తి మేర మంచి చేసేందుకు, అండగా ఉండేందుకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైల్వే కోడూరు బిడ్డగా తాము అండగా ఉంటామని, రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలవడం పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదని, తప్పనిసరిగా రైల్వే కోడలు నియోజకవర్గ అభివృద్ధికి ఈ చర్య భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇస్తాయని ఆయన తెలియజేశారు. మొత్తానికి పంతగాని పంతం ను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందనే చెప్పాలి.

## రాజంపేట నియోజకవర్గం

# కడప జిల్లాలో విలీనం

**(మొదటి పేజీ తరువాయి)**రాజంపేట, నందలూరు సుండుపల్లె వీరబల్లి లను కూడా కడప జిల్లాలో భాగంచేయడం వెనుక రాజంపేట తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు నిరంతర కృషి, పట్టుదల, రాజకీయ నిబద్ధతే ప్రధాన కారణమని నియోజకవర్గ ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ఇది ఆయన ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావానికి, బాధ్యతాయుత నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దారి

ఈ నిర్ణయంతో జిల్లా కార్యాలయాలకు చేరుకోవడం సులువు అధికార వ్యవహారాల్లో ఆలస్యం తగ్గింపు అభివృద్ధి పనులకు వేగం ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### బొబ్బిలి రాయుడు ప్రశంసలు

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ, "పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం సాధించిన నాయకుడు చమర్తి జగన్మోహన్ రాజు. ఒంటిమిట్ట-సిద్ధవటం, రాజంపేట , నందలూరు, వీరబల్లి, సుండుపల్లి లు కడప జిల్లాలో విలీనం కావడం ఆయన నిరంతర పోరాటానికి లభించిన ఘన విజయం. ఇది రాజంపేట నియోజకవర్గ భవిష్యత్తును మార్చే నిర్ణయం అని వ్యాఖ్యానించారు. ప్రజల విశ్వాసానికి ప్రతీక పార్టీ ప్రయోజనాలకే పరిమితం కాకుండా నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసే నాయకుడిగా చమర్తి జగన్మోహన్ రాజు మరోసారి నిరూపించుకున్నారని ఆయన అన్నారు. రాజకీయ ఒత్తిళ్లు, అడ్డంకులను అధిగమించి సాధించిన ఈ విజయం ఆయన రాజకీయ జీవితంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

### ప్రజల కృతజ్ఞతలు

ఈ నిర్ణయానికి కారణమైన చమర్తి జగన్మోహన్ రాజుకు రాజంపేట, ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. "మా సమస్యను తన సమస్యగానే భావించి పరిష్కారం సాధించిన నాయకుడు" అంటూ ఆయనను ప్రశంసిస్తున్నారు.

CHANGE OF NAME

I, PABATTI NAGARAJA NAGAMANI (OLD NAME) W/O P.NAGARAJA, R/O 6-301, YERRAGANGADHARAM STREET, MADANAPALLE, ANNAMAYYA (D.T), ANDHRA PRADESH.I CHANGED MY NAME TO M S NAGAMANI.HENCE FORTH,I WILL BE KNOWN AS M S NAGAMANI.

# కల్తీ మద్యం కేసులో ముగిసిన నిందితుల కస్టడీ

**- కనెషిన్ ఫాంలో సంతకం పెట్టకుండా వెళ్లిపోయిన నిందితులు**

**- తర్జనభర్జన పడ్డ ఎక్సైజ్ అధికారులు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధన్ రావుతోపాటు జగన్మోహన్, రమేష్, అష్రఫ్,ఆలీలను ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకోవడం తెలిసిందే.మూడు రోజుల పాటు అనుమతి కోరుతూ కస్టడీ తీసుకోగా సోమవారం ఉదయం 10 గంటలకు కస్టడీ సమయం ముగిసింది.ఆ వెంటనే వారిని కోర్టులో హాజరు పరచాల్సి ఉంది.కాగా ఈ కేసులో మొత్తం 33 మంది నిందితులు ఉండగా,ఇప్పటికే 25 మందికి కస్టడి విచారణ పూర్తి చేశారు.ప్రస్తుతం కస్టడీకి తీసుకున్న 5 మంది నిందితుల వద్ద స్టేట్మెంట్లు రికార్డు చేసిన అనంతరం తిరిగి వారిన సకాలంలో కోర్టులో హాజరు పరచి,సబ్ జైలుకు తరలించాల్సి ఉంది.అయితే ఎ1 నిందితుడు జనార్ధనరావుతో సహా మరో నలుగురు నిందితులు స్టేట్ మెంట్లలో సంతకాలు పెట్టకుండా నిరాకరించినట్లు తెలిసింది.దీంతో సోమవారం ఉదయం 10 గంటలకే కస్టడీ సమయం ముగిసినప్పటికీ మధ్యాహ్నం 12:30 గంటల వరకూ నిందితులు ఎక్సైజ్ స్టేషనులోనే ఉండుపోవాల్సి రావడంతో పోలీసులు మల్లగుల్లాలు పడ్డారు.పోలీసులు తమ ఇష్టారీతిలో విచారించి,వారికి ఇష్టం వచ్చినట్లు నివేదిక సిద్ధం చేసుకోవడం,తాము చెప్పినట్లు కాకుండా సంభంధం లేనివన్నీ చేర్చి సంతకం పెట్టమంటే ఎలా పెడతామని తిరగబడి సంతకం పెట్టకుండా నిందితులు పోలీసులకు ఝులక్ ఇచ్చినట్లు తెలిసింది.అప్పటికే కస్టడి సమయం ముగిసిపోవడం, జనార్ధనరావుతో పాటు మిగతా నిందితులు సంతకాలు పెట్టమని తిరగబడటంతో ఎక్సైజ్ పోలీసులకు ఏం చేయాలో దిక్కుతోచక తలలు పట్టుకున్నారు.తరువాత ఏమి చేసుకున్నారో ఏమో మధ్యాహ్నం 1గంట తరువాత నిందితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అనంతరం కోర్టుకు తరలించారు.

# సామాజిక తనికి సమన్వయ సమావేశము.




**పీలేరు మేజర్ న్యూస్:** 2024బి25 ఆర్థిక సంవత్సరమున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టిన పనులు మరియు పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణములు పనుల పై సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశము మండల అభివృద్ధి అధికారి శివశంకర్ అధ్యక్షతన సోమవారం జరిగినది. ఈ సమావేశమున ఉపాధి సిబ్బంది , సామాజిక తనికి సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ ల తో ఎంపీడీవో శివశంకర్ మాట్లాడుతూ మారిన సామాజిక తనిఖీ నిబంధనలు తెలియజేస్తూ రెండు నెలల వరకు సామాజిక తనిఖీ జరుగునని మరియు రికార్డులు సమయానికి సామాజిక తనికి సిబ్బందికి అందజేయాలని తెలిపారు. ఈ సామాజిక తనిఖీ 30/12/2025 తేదీ నుండి ప్రారంభమగునని ఎంపీడీవో తెలిపారు .2024బి25 సంవత్సరము 6.76 కోట్లు ఖర్చు చేయడమైనదని అశోక్ రెడ్డి తెలియజేశారు ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ నాయక్, సూర్య పాల్గొన్నారు.

# పట్టపగలే మహిళపై దాడి - చోరీకి యత్నం

**సంబేపల్లి, మేజర్ న్యూస్:** పట్టపగలే మహిళపై దాడి చేసి మెడలో ఉన్న బంగారు గొలుసు చోరీకి గుర్తుతెలియని వ్యక్తి పాల్పడినట్లు బాధితురాలు రాళ్లపల్లి రెడ్డమ్మ తెలిపారు. మండల పరిధిలోని గుట్టపల్లి గ్రామం గుట్టపల్లి కస్పాలో కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిపై రాళ్లపల్లి రెడ్డయ్య రెడ్డమ్మ దంపతులు నివాసం ఉన్నారు. బాధితురాలు వివరాల మేరకు సోమవారం ఉదయం 10 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంలో వచ్చి ఇంటి బయట ఒంటరిగా ఉన్న మహిళను గుర్తించి త్రాగడానికి నీళ్లు అడిగినట్లు తెలిపారు. నీళ్లు తెచ్చి ఇవ్వడానికి మహిళ ఇంటిలోకి వెళ్లడంతో వెనుక వైపున వెళ్లి మహిళ గొంతు నులిమి గోడకేసి కొట్టినట్లు తెలిపారు. మహిళ కేకలు వేయడంతో పక్కింటి వారు గోడదుంకి రావడంతో గుత్తి తెలియని వ్యక్తి మహిళను వదిలేసి తన ద్విచక్ర వాహనంలో కోన వైపు వెళ్లినట్లు తెలిపారు. గుర్తుపట్ట కన్నా ఉండేందుకు తలకు ఎర్రని హెల్మెట్ ధరించినట్లు తెలిపారు మహిళపై దాడి సమయంలో పెనుగలాటలో అతని సెల్ ఫోన్ ఇంటిలోనే కింద పడిపోయింది చెప్పులు బయటే వదిలేసి పారిపోయాడు. దీంతో బాధితురాలు భర్త రెడ్డయ్య సంబేపల్లి ఎస్సై కి ఫోన్ చేసి సమాచారమిచ్చినట్లు తెలిపారు. ఎస్ ఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. సెల్ ఫోన్ చెప్పులు స్వాధీనం చేసుకుని కాల్ డేటా ద్వారా నిందితుడిని త్వరలోనే గుర్తిస్తామని తెలిపినట్లు తెలిపారు ఇంటిలో ఒంటరిగా ఉన్న మహిళలను గుర్తించి మెడలో ఉన్న బంగారు చోరీకి చేసేవారిలా ఉన్నట్లు తెలుస్తోంది.ఈ విషయంపై ఎస్ఐ ను వివరణ కోరగా చోరీకి ప్రయత్నించిన మాట వాస్తవమేనని సెలోనే స్వాధీనం చేసుకున్నామని కాల్ డేటా ద్వారా నిందితున్ని త్వరలోనే గుర్తిస్తామన్నారు.






# అన్నమయ్య జిల్లాను ముక్కలు చేయడంతో కౌన్సిలర్ రాజీనామా

**-మదనమోహన్ రెడ్డి తన రాజీనామాను ఇంచార్జ్ కమిషనర్ కు అందజేత**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2022 ఏప్రిల్ 4వ తేదీన రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి నేడు జిల్లాను మూడు ముక్కలు చేసి కేబినెట్ సమావేశములో ఆమోదించడంతో మనస్థాపం చెంది మునిసిపల్ 20వ వార్డు కౌన్సిలర్ మదన్ మోహన్ రెడ్డి తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ రవి రెడ్డికి అందజేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గాన్ని కడప జిల్లాలో, రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో, రాయచోటి (అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్) నియోజకవర్గాన్ని కొత్తగా ఏర్పడిన మదనపల్లి లో కలుపుతూ కాబినెట్ ఆమోదం తెలుపుతూ చేసిన తీర్మానం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు రాయచోటి ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటి నడిబొడ్డున 70 వేల మంది సమక్షంలో రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగానే ఉంటుందని హామీ ఇచ్చారన్నారు. ఆనాడు రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంతో మెడికల్ కాలేజీ మదనపల్లికి ఇచ్చారని, సైనిక్ స్కూల్ ను కూడా పీలేరుకు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ విధంగా రాయచోటి ప్రాంతాన్ని ముక్కలు ముక్కలుగా చేయడంతో మనస్థాపం చెంది తన తన పదవికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా 20వ వార్డు ప్రజలు కూడా నన్ను క్షమించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని మరొకసారి పునరాలోచన చేయాలనీ రాయచోటి ప్రాంత ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన సూచించారు.

# అన్నమయ్య జిల్లాను కొనసాగించండి

**-ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం**



**రామాపురం మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాను కొనసాగించవల సిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్యజిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమ సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి అన్నమయ్య జిల్లా రైతు సంఘం కార్యదర్శి హరినాధ నాయుడుతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం ఈ ప్రాంత ప్రజలు జీరి?ంచుకోలేనిదని అన్నారు. జిల్లా కేంద్రం ఏర్పడి సుమారు మూడు సంవత్సరాలు పూర్తి అయిందని, ఇప్పుడిప్పుడే ఈ ప్రాంతం అభివ ృద్ధి పథంలో పయనిస్తున్నదని అటువంటి సమయంలో జిల్లాను తొలగించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకొని తిరిగి అన్నమయ్య జిల్లాను పునరుద్ధరించవలసినదిగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. జిల్లా కేంద్రం సమీపంలో ఉండటంవల్ల ఈ ప్రాంత రైతులకు ఎంతో సౌకర్యంగా ఉందని, అనవసర ఖర్చులుతగ్గి ఆర్థికంగా నెలతొ క్కుకుంటున్నారని, ఈ పరిస్థితుల్లో జిల్లాను తొలగించడం వంటి ఆలోచన ఈ ప్రాంతానికి సరాఘాతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉండడంవల్ల నిరుద్యోగులకు సైతం ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని, వెనుకబడిన ఈ ప్రాంతానికి జిల్లా కేంద్రం వల్ల ఇప్పుడిప్పుడే ఉపాధి అవకాశాలు ఊపందుకున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై అన్నమయ్య జిల్లాను తొలగించి, రాయచోటి నియోజకవర్గాన్ని మదనపల్లి జిల్లాలో విలీనం చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని, ఈ వార్తలు ఈ ప్రాంతానికి చెందిన ప్రతి ఒక్కరిని ఆవేదనకు గురి చేస్తున్నాయని, వెంటనే ఈ నిర?యాన్ని సమీక్షించుకోవాలని రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందరరేగా రైతు సంఘం నాయకుడు హరినాధ నాయుడుతో కలిసి అన్నమయ్య జిల్లాను కొనసాగించమని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవలసినదిగా ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించారు.

# ముమ్మరంగా అయ్యప్ప నాయిని చెరువు సర్వే పనులు :తహసిల్దార్ శివకుమార్



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణంలోని అయ్యప్ప నాయిని చెరువు సర్వేనెంబర్ 309లో మొత్తం విస్తీర్ణం 60 ఎకరాల 8 సెంట్లు సర్వే పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు పీలేరు తాసిల్దార్ శివకుమార్ తెలిపారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు అయ్యప్ప నాయిని చెరువులు సుందరీకరణ చేస్తామని చెరువు పరిశీలన అనంతరం చెరువును సర్వే చేయాలని తాసిల్దార్ ని శనివారం పీలేరు పర్యటనలో ఆదేశించడంతో వెంటనే స్పందించిన తాసిల్దార్ పీలేరు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మురుగయ్య, మండల సర్వేయర్ రెడ్డిశేఖర ఆధ్వర్యంలో వీఆర్ ఓ లు,గ్రామ సర్వేయర్ల తో టీంను ఏర్పాటు చేసి సర్వే చేయమనడంతో సోమవారం గ్రీవెన్స్ డే అనంతరం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సిబ్బంది ఇరిగేషన్ వారితో సంయుక్తంగా చెరువు విస్తీర?ం దురాక్రమణ స్థలం గుర్తించడంలో నిమగ్నం అయ్యారు. సాయంకాలం నాలుగు గంటల సమీపంలో తాసిల్దార్ శివకుమార్ చెరువు సమీపంలో సర్వే పనులను సమీక్షించారు చెరువు చుట్టుపక్కల చెరువు విస్తీర?ం, దురాక్రమణ ప్రాంతాన్ని గుర్తించి నిక్కచ్చిగా హద్దులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. చెరువుకు సంబంధించిన మ్యాపు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లోసర్వేలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురగయ్య, మండల సర్వేయర్ రెడ్డి శేఖర, పీలేరు వీఆర్వోలు రెడ్డి శేఖర, కళ్యాణి, ప్రసాద్, బోడుమల్లువారిపల్లి విఆర్వో సిద్ధు, సచివాలయం వీఆర్వోలు, సర్వేయర్ రమేష్ బాబు, బాలకృష?, వినోద్, రవి, జెస్విని, ఇరిగేషన్ ఎ ఇ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ వర్శిటీలో ఎథికల్ హ్యాకింగ్,సైబర్ సెక్యూరిటీపై హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్

– హాజరైన సుప్రజ టెక్నాలజీ ప్రతినిధులు సంతోష్,హాఫీద్,కృష్ణ కుమార్




**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం వారు విద్యార్థుల కోసం ఎథికల్ హ్యాకింగ్ మరియు సైబర్ సెక్యూరిటీపై వారం రోజుల పాటు హ్యాండ్స్ ఆన్ వర్క్షాప్ కమ్ హ్యకథాన్ కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడకు చెందిన సుప్రజ టెక్నాలజీ ఫౌండర్ సంతోష్. సి,మెంటర్ హాఫీద్,సెక్యూరిటీ అనలిస్టులు కృష్ణ కుమార్ మరియు డీఎన్ – స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తాలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సి. సంతోష్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనే లక్ష్యంతో ఎథికల్ హ్యాకింగ్ మరియు సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఎంతో కీలకమైందన్నారు. అలాగే ఎథికల్ హ్యాకింగ్ ద్వారా సంస్థల డేటా మరియు సిస్టమ్‌లనుసురక్షితంగాఉంచే విధానాలు ,ఆధునిక సైబర్ సెక్యూరిటీ టూల్స్ మరియు మెథడాలజీల వినియోగంపై విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించడం కోసం మొదటి ఐదురోజులపాటు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించి,చివరి రోజున హ్యాకథాన్ మరియు ప్రాక్టికల్ స్కిల్ సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ఎథికల్ హ్యాకింగ్ టెక్నిక్స్,పెనిట్రేషన్ టెస్టింగ్ అనగా సిస్టమ్‌పై నిజమైన దాడి జరగకముందే,దాడి జరిగితే ఏమవుతుందో పరీక్షించి,లోపాలను ముందుగానే గుర్తించడం,నెట్‌వర్క్ సెక్యూరిటీ,సైబర్ థ్రెట్లు,మాల్వేర్,ఫిషింగ్ దాడులు,డేటా సెక్యూరిటీతో పాటు ఆధునిక సైబర్ సెక్యూరిటీ టూల్స్ మెథడాలజీల వినియోగంపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. సైబర్ సెక్యూరిటీ పరిజ్ఞానం కలిగిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ కంపెనీలు,బ్యాంకింగ్ రంగం,ప్రభుత్వ సంస్థలు, డిఫెన్స్ మరియు ఐటి రంగాల్లో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో– ఆర్డినేటర్లు ముత్తరసు,ఎమ్. ఫాతిమా బేగం, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు

తహశీల్దార్ శ్రీనివాసులు




**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలోని పంచాలమర్రి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం గత కొన్ని రోజులుగా పంచాయతీ భవనానికి కేటాయించిన స్థలంలో ఓ వ్యక్తి ఆక్రమణకు ప్రయత్నించగా అధికారులు, కూటమి నాయకులు అడ్డుకున్నారు. ఈ వివాదం కొనసాగుతూ రావడంతో చివరికి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఎస్సై అనిల్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో థామస్ రాజా, కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, వీఆర్వో వెంకటేష్, తదితరులు సమావేశంలో తహశీల్దార్ పంచాయతీ భవన నిర్మాణానికి కేటాయించిన భూమి ప్రభుత్వం దేనని ఎవరు అడ్డుకోవడానికి వీలు లేదని సదరు ఆక్రమణ వ్యక్తికి నోటీసులు ఇచ్చి రెండు రోజుల్లో స్థలం ఖాళీ చేయించి భవన నిర్మాణం పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బిజెపి రామస్వామి రెడ్డి, జనసేన సిద్ధమల్ రెడ్డి,ఆనంద రెడ్డి, రామచంద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఓ వరం

– లబ్ధిదారులకు నేరుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరమని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని అంకిశెట్టిపల్లి,పొన్నీటీపాళ్యం,వేంపల్లి పంచాయతీలలో పది మంది లబ్ధిదారులకు రూ. 13లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలనువేగవంతంగానిర్వహిస్తున్న కూటమి పాలనలో ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వివిధ అనారోగ్య పరిస్థితులలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులను మంజూరు చేసి నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందించే బాధ్యత తీసుకుందామన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం మరింత మెరుగ్గా పనిచేసేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యేకి అంకిశెట్టిపల్లి పంచాయతీ ఇంచార్జ్ జంగాల వెంకటరమణ ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోం దన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వారి శ్రేయస్సు కోసం పరితపిస్తున్న ఏకైక నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెవి రమణ,జెసిబి వేణు,జీవీ నాయుడు, ఈశ్వర్ నాయుడు,గురునాథ్ యాదవ్,నాగమణి ,రెడ్డి రాయల్,చల్లా చలపతి,ఇక్బాల్,నిస్సార్ అహ్మద్,మాజీ జెడ్పిటిసి రంగప్ప,బైగారి రాజా నాయుడు,సోమశేఖర్ నాయుడు పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సైకు సన్మానించిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలం సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రతాప్ ను సోమవారం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో పూలమాలవేసి సన్మానించారు. ఈసందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గం అధ్యక్షులు ప్రతాప్ కుమార్ మాదిగ, ఇన్చార్జి తిరుపాలు మాదిగ లు మాట్లాడుతూ దళితుల పట్ల జరిగే అంటరానితనం,దాడులు జరగకుండా అరికట్టి న్యాయం చేయాలని కోరారు. దళితులకు చట్టపరమైన సమస్యలు ఏమైనా ఎదురైతే న్యాయం చేస్తానని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గం ఎంఎస్పిగౌరవాధ్యక్షులురిటైర్డ్‌టీచర్‌ఆదినారాయణ, ములకలచెరువు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణప్ప, తోపు రమణ, రామకృష్ణ, హరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కే.విపల్లిలో 2026 యుటిఎఫ్ డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ






**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** కె.వి పల్లి మండలంలోని మోడల్ స్కూల్‌లో 2026 సంవత్సరానికి సంబంధించిన యుటిఎఫ్ నూతన డైరీలు, జీవోల సంపుటి, క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారులు పి. రెడ్డి భాషా, ఎం. సుబ్రహ్మణ్యం రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వులు, ఉపాధ్యాయులకు అవసరమైన విలువైన సమాచారం డైరీలో పొందుపరిచినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు డైరీని పూర్తిగా అధ్యయనం చేసి ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మదనపల్లి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న అన్ని పాఠశాలలకు కామన్ ఆప్షనల్ హాలిడే ప్రకటించాలని, అలాగే సరెండర్ లీవ్‌కు సంబంధించిన డబ్బులు విడుదల చేయడంతో పాటు ఇంటీరియర్ రిలీఫ్ ఫండ్ (ఐఆర్) 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం కె.వి పల్లి, కలికిరి ఉన్నత పాఠశాలలపదవతరగతి విద్యార్థులకు రూ. 5,000 విలువైన యుటిఎఫ్ రూపొందించిన ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్స్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయక్‌తో పాటు యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ గంగమ్మ తల్లి జాతరలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం గాదెల వెంకట్రావు పురంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక మండలం గాదెల వెంకటాపురం గ్రామ ప్రజలు, నాయకులుఆహ్వానంమేరకు శ్రీ గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలోకూటమి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదిత్యలో ఘనంగా ఐఈటీఈ విద్యార్థి శాఖ ప్రారంభోత్సవం

– హాజరైన సి–డాట్ సైంటిస్ట్ – బి ఎన్.విజయ్ కుమార్ – విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్స్ (ఐఈటీఈ) విద్యార్థి శాఖ ప్రారంభోత్సవ కార్యక్ర మం డిసెంబర్ 27న ఘనంగా నిర్వహించారు. టెక్నోవేటర్స్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్.రామ మోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం.నాగమల్లా రెడ్డి మరియు డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డిలు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పేయ్యాల ఐఈటీఈ



విద్యార్థి సభ్యత్వ సర్టిఫికెట్లను పంపిణీ చేసి, విద్యార్థుల వృత్తి నైపుణ్యాభివృద్ధిలో ఐఈటీఈ వంటి వృత్తి సంస్థల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి – డాట్),బెంగళూరులో సైంటిస్ట్ – బిగా పని చేస్తున్న ఎన్. విజయ్ కుమార్ హాజరయ్యారు. ప్రారంభోత్సవం అనంతరం ఆయన వీఎల్ఎస్ఐ సాంకేతికతలో ఉత్పన్నమవుతున్న ధోరణులు అనే అంశంపై సాంకేతిక ఉపన్యాసం అందించి, పరిశ్రమలోని తాజా సాంకేతిక పరిణామాలు మరియు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఐఈటీఈ కన్వీనర్ డాక్టర్ కె.వి. వరప్రసాద్,కో–ఆర్డినేటర్లుడాక్టర్ జె. ప్రదీప్ ఏ. అమరేశ్వర కుమార్లు సమర్థవంతంగా సమన్వయం చేశారు. ఈ తరహా వృత్తి సంస్థల కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయడంలో సాంకేతిక పరిజ్ఞానం మరియు వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల యాజమాన్యం అభిప్రాయపడింది.

# రాజకీయ కుట్రలతో రాయచోటి జిల్లా కేంద్రాన్ని రద్దు చేయడం దుర్మార్గం



- జిల్లా కేంద్రాన్ని యథాతథంగా కొనసాగించకుంటే ప్రాణత్యాగానికైనా సిద్ధం
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరిక
- జిల్లాను యథాతథంగా కొనసాగించడానికి రాజకీయంగా మీకు మేలు జరుగుతుందంటే జిల్లా కోసం నేను రాజకీయాలకు కూడా శాశ్వితంగా స్వస్తి పలుకుతా

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి జిల్లా కేంద్రాన్ని రాజకీయ కుట్రలతో రద్దు చేయడం దుర్మార్గమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు రాజకీయ నిర్ణయంతో భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారన్నారు. ఈ ప్రాంత మనోభావాలను అర్థం చేసుకోకుండా , స్వార్థంతో రాయచోటి జిల్లా కేంద్రాన్ని తీసేయడంలో కేవలం రాజకీయ కారణమే కనపడుతోందన్నారు. మీ స్వార్థం కోసం చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా ఏ జిల్లా కేంద్రమూ రద్దు కాలేదన్నారు. మొదటి సారి ఈ జిల్లా కేంద్రాన్ని తీసేస్తురన్నారు. ఉన్న రాయచోటి జిల్లా కేంద్రాన్ని రద్దు చేసి మమ్ములను తీవ్ర ఆవేదనకు గురి చేశారన్నారు. మా ఆవేదనను రికార్డు మూలంగా వెలిబుచ్చినా మీ నిర్ణయం మీరు తీసుకున్నారు. ఈ జిల్లా కేంద్రాన్ని యథాతథంగా కొనసాగించకుంటే నేను ప్రాణ త్యాగానికైనా సిద్ధం. లేదు మీరు రాజకీయ పరంగా నిర్ణయం తీసుకున్నారు కాబట్టి రాజకీయంగా పైచేయిగా ఉండాలని ఆలోచనలు చేస్తున్నారు కాబట్టి జిల్లా కేంద్రాన్ని యథాతథంగా కొనసాగిస్తారంటే మీకు రాజకీయంగా మేలు జరుగుతుందంటే నేను రాజకీయాలకు కూడా స్వస్తి పలకడానికి సిద్ధమని తెలుపుచున్నాను. నేను ఇంతకన్నా ఈ ప్రాంత వాసిగా చేయగలి గిందేమీ లేదన్నారు. మీరు తీసుకున్నది రాజకీయ నిర్ణయం కాబట్టి ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

జిల్లా కేంద్ర కుట్రలపై నేను ముందు నుంచే చెప్తున్నా.... జిల్లా కేంద్రంపై కుట్ర పన్నుచున్నారని నేను చాలా కాలంగా చెప్పుచున్నానని, జిల్లా కేంద్రాన్ని యథాతథంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పూర్తి వివరాలతో లేఖ సమర్పించామని, జిల్లా కలెక్టర్ ను కలిసి మా ఆవేదనను వెలిబుచ్చామన్నారు. జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సిద్ధమై పోయాయని,తగిన మౌలిక వసతులు సమకూరాయని, కలెక్టర్ బంగ్లా కూడా సిద్ధమైందని ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా కేంద్రాన్ని విభజిస్తే మా మనుగడ వుండదూ అని నా ఆవేదనను వెలిబుచ్చానన్నారు. ఈ ప్రాంత మేధావులు, విద్యావంతులకు కూడా జిల్లా కేంద్రం నిలబెట్టడం కోసం మీ వంతు ప్రయత్నం చేయండి అని కూడా పిలుపునిచ్చానన్నారు. విభజన వద్దనుకున్నటువంటి మాకు, విభజన జరిగితే మా మనుగడ ఉండదు అని మేము ఏదైతే ఆలోచన మాకు కలిగిందో,అదేమీరుముందునుంచి లోలోపల ఆలోచనలు చేసుకుంటూ ఈ రోజు రాయచోటి జిల్లా కేంద్రాన్ని రద్దు చేసే విధంగా క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోనున్నట్లు మాకు పూర్తి సమాచారం ఉందన్నారు.

స్వార్థపూరిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి...గతంలో రాష్ట్రం విడిపోయేటప్పుడు ఆఖరి బంతి ఉంది అని ఒకాయన రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే, ఈ రోజు మందబలం ఉంది అనేటటువంటి కొంతమంది వ్యవహరించిన తీరుతో ప్రజా స్వామ్య పరంగా గళంగా వినిపించలేని పరిస్థితులు సృష్టించి నిర్దాక్షిణ్యంగా ఈ ప్రాంత ప్రజలను ఆవేదనకు గురి చేస్తున్నార న్నారు. ఏ రోజూ తాను పదవుల కోసం అర్రులు చాసలేదన్నారు. ఈ ప్రాంతానికి చేయాల్సిన పనులు గురించి ఆలోచనలు చేసేవారమ న్నారు. దాన్ని పెడార్థాలు తీసి, చేసేటటువంటి మంచిని ప్రజలకు చేరనీయకుండా, మంచిని చేసే ఆలోచనలు మీరు చేయలేక, ఈ రోజు రాయచోటి ప్రాంతాన్ని అస్థిర పరుస్తున్నారన్నారు. ఇంతకన్నా ఫైనల్‌గా మీకు చెప్పేదేమీ లేదన్నారు. జిల్లా కేంద్రం కోసం నేను ప్రాణత్యాగం చేసేందుకైనా సిద్ధం అని చెప్పుచున్నా మీరు రాజకీయంగా నిర్ణయం తీసుకున్నందున మీకు స్పందించే గుణం ఉండదన్నారు. ఈ జిల్లాను యథాతథంగా కొనసాగిస్తారంటే నేను రాజకీయలకు పూర్తిగా శాస్వితంగా దూరమవుతానన్నారు. మీ స్వార్థ పూరిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. నష్టం చేస్తున్న ,అస్థిర పరుస్తున్న ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం పదింతల కసి,పట్టుదలతో ప్రాణం ఉన్నంతవరకూ పని చేసి తోడుగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. మీరు తీసుకుంటున్న నిర్ణయం నెలలోనూ ఏడాది లోనూ మాసిపోయేది కాదని, జీవితాంతం, భవిష్యత్తు తరాలకు మీరు చేసిన నష్టాన్ని ఈ ప్రాంత ప్రజలు గుర్తుకు పెట్టుకుంటార న్నారు. ఇప్పటికైనా మీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. మేమంతా ఇంకా రోడ్డుకు ఎక్కలేదన్నారు. రాజకీయ నిర్ణయం తీసుకున్నందున ఇప్పటికీ సమయం ఉందన్నారు. ఈ రోజున ఈ ప్రాంతానికి నష్టం కలగకుండా ఖచ్చితంగా మంచి నిర్ణయం తీసుకుని అన్నమయ్య జిల్లాను యథాతథంగా కొనసాగిస్తారని ఆశిస్తున్నామన్నారు. లేదంటే ప్రజల నిర్ణయం మేరకు పోరాటాలును ఉదృతం చేస్తామన్నారు. తామురాయచోటిని ఎన్నో రంగాలలో అభివృద్ధి చేశామన్నారు. ఆర్‌డిఓ, డిఎస్‌పి కార్యాలయాలు లేని ఈ ప్రాంతాన్ని ఆ రెండింటి తో పాటు జిల్లా కేంద్రం చేశామన్నారు.

ఎన్నికల హామీని చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవాలి... ఎన్నికలలో తాను ఓటమి చెందినా పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చి నేను ఓడిపోయినా పర్వాలేదని, ఈ రోజు రాయచోటి జిల్లా కేంద్రంలో అనతి కాలంలో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలకు సంబంధించిన శాసన సభ్యుల ఎన్నికల కౌంటింగ్ ఇక్కడే జరగడం, పార్లమెంటు సభ్యుడి నామినేషన్ దరఖాస్తులు రాయచోటి కలెక్టరేట్‌లోచేయడంమొత్తంజిల్లా యంత్రంగం అంతా రాయచోటి లో ఉండడం అంటే అది జిల్లా కేంద్రం అవ్వబట్టేనని సాధ్యపడిందని, అనతి కాలంలోనే జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేసి చూపించామన్న గర్వమే మిగిలిందన్నారు. నేను ఓడిపోయినా, మా పార్టీ ఓడిపోయినా మీ పార్టీ అధికారం లోకి రావడం జిల్లా పోదు, జిల్లా కేంద్రం ఉంటుందని ఆశించామ న్నారు. కానీ కుట్రలు చేయడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందర బహిరంగ సమయంలో రాయచోటి జిల్లా కేంద్రం ఉంటుందని మీరు మాట ఇచ్చి, మోసం చేశారన్నారు. 4 సార్లు ముఖ్యమంత్రిగా 17 సంవత్సరాల అనుభవంఉన్న ముఖ్యమంత్రిగా మీరు ఈ ప్రాంతానికి ఎటువంటి మేలు చేయకపోగా, మేము కష్టపడి సాధించుకున్న రాయచోటి జిల్లా కేంద్రాన్ని తీసేయడం ఎంతవరకు సమంజసమన్నారు. జిల్లాను విభజించేది మీరే విభజన అయినతరువాత ప్రశ్నించకుండా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించేది మీరే జిల్లా కేంద్రం పోవడానికి కారకులు మీరే ఇప్పుడు ధర్నాలు, ర్యాలీలుకు,బంద్ లకు పిలుపు నిచ్చేది మీరే ఇది చూసి ప్రజలు స్ఫూర్తిని కోల్పోవుచున్నారని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మదనపల్లె నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత

- రాష్ట్రస్థాయి పార్టీ పదవులు కేటాయింపు హర్షణీయం
- వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ వెల్లడి
- పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమారుకి ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైసిపిలో కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని,పదవి అలంకార ప్రాయం కాదు,ఒక భాద్యత అని, సీనియర్ నాయకులు జడ్పీటీసీ ఉదయ్ కుమార్ వైసిపి రాష్ట్ర కార్యదర్శి కావడం హర్షణీయమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటీవల వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా మదనపల్లె జెడ్.పి.టీ.సి ఉదయ్ కుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ చేతుల మీదుగా అవెన్యూ రోడ్డు వైసిపి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. దుశ్శాలువతో సన్మానించి,పూలమాలలు వేసి,పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ఉదయ్ కుమార్ లాంటి సీనియర్ నాయకుడికి రాష్ట్రస్థాయి వైసిపి కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి,పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి.మిథున్ రెడ్డి మదనపల్లెకు అధిక ప్రాముఖ్యత ఇచ్చి రాష్ట్ర స్థాయి పదవులు కేటాయించారని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి అనంతపురం పార్లమెంటు పరిశీలకులుగా,మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి వైసిపి కౌన్సిల్ సభ్యులుగా,ఎపిఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం రాష్ట్ర వైసిపి కౌన్సిల్ సభ్యులుగా,ఉదయ్ కుమార్ రాష్ట్ర వైసిపికార్యదర్శిగానియమించడం జరిగిందని వివరించారు. మదనపల్లె నియోజకవర్గంలొ రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించే నాయకులు వుండటం గర్వకారణమన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేసే నాయకులు వుండటం,తిరిగి జగన్మోహన్ రెడ్డి ని సిఎం చేయాలనే సంకల్పంతో పని చేద్దామని పిలుపు నిచ్చారు. జగన్ 2.0లో కార్యకర్తలకే అధిక ప్రధాన్యత వుంటుందని,వారి అభిప్రాయాలను గౌరవిస్తూ పాలన సాగుతుందనివివరించారు. మదనపల్లె జడ్పీటీసీ,రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు అని,జగన్‌యువసేనస్థాపించిమొట్టమొదటిసారిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని వివరించారు. అనంతరం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని పార్టీ బలోపేతానికి అవిశ్రాంతంగా పని చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి చిన్న విషయానికి కేసులు పెట్టి వేధిస్తోందన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని, అందరికీ అండగా ఉంటామన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఇప్పటినుండే కష్టపడి పనిచేసి 2029లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోవి.ఎస్.రెడ్డి,సర్పంచ్ మహేష్ బాబు, కౌన్సిలర్లుఈశ్వర్‌నాయక్ ,ఎస్.వి. రమణ,శ్రీనివాసులు, ఎస్.కే.ఇర్ఫాన్,శీలం రమేష్,అనంత మునిశేఖర్,సిద్ధల వేమారెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,దండు రామాంజులు, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,శారదా రెడ్డి,వినుథా భాయి,నాగమణి పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిట్వేలి లో మండుతున్న కూరగాయల ధరలు



- నియంత్రించే అధికారులు కరువాయే
- చిట్వేలి నడిబొడ్డులో నాబార్డ్ నిర్మించిన గదులకు గ్రామీణ సంత ఏమైంది

**చిట్వేలి, మేజర్ న్యూస్ ;** రోజురోజుకు కూరగాయల ధరలు మండుతున్నాయి ఏమి కొనాలన్నా ఏమి తినాలన్నా పేద మధ్యతరగతి కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటి నుండి కూంగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఒక చిట్వేలి మండలంలోని ఈ ధరలు ఉన్నాయని వినియోగదారులు వాపోతున్నారు. ధరలను నియంత్రించే అధికారులు లేక ఇస్తానుసారంగా ధరలు పెంచేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. చిట్వేలి నడిబొడ్డులో గ్రామీణ సంత, ఏర్పాటు కోసం నాబార్డ్ నిధులు వినియోగించి గత ప్రభుత్వంలో అక్కడ గదులు రైతులకు గ్రామీణ సంత ఏర్పాటు చేశారు. ఇంతవరకు వాటిల్లో బైకులు, పట్టలు, పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. అదే రైతు నేరుగా పండించిన పలు కూరగాయలు పలు రకాల వంటివి ఆ సంతలో విక్రయానికి ఏర్పాటు చేసుకుంటే ఒకవైపు రైతుకు మేలు జరుగుతుంది. విశాలమైన స్థలము ఉన్నచోట పలు రకాల సంతలు ఏర్పాటు చేయవచ్చు అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లు తయారయింది ఇక్కడ పరిస్థితి అని పట్టణ ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. చుట్టుపక్కల రకరకాల పంటలు వేస్తూ వేసిన పంటకు గిట్టుబాటు ధరలు రాక రైతు బాధపడుతుంటే అదే రైతు కోసం లక్షల రూపాయలు వెతించి నిర్మించిన ఆ గదులు నిరుపయోగంగా ఉన్నాయి. ఇక కూరగాయలు ధరల విషయానికి వస్తే పైన ధరలు ఉన్నాయి మేము ఏమి చేయాలి అని పట్టణంలో వ్యాపారాలు చేసేవారు మాటలు ఇలా ఉంటే ధరల విషయానికి వస్తే ఏది కొనాలన్నా కొరివితో గోక్కున్నట్టుగా ధరలు ఏర్పాటు చేశారు. వామ్మో ఈ ధరలు పెట్టి ఏమి కొనాలి ఏ పండుగ చేసుకోవాలి అని దుకాణాల దగ్గరికి వచ్చిన మహిళలు అవాక్కవుతున్నారు. ఇకనైనా ధరలు నియంత్రణ చేపట్టే అధికారులు కాస్త చొరవ చూపితే బాగుంటుందని తూనికలలో కూడా లోపాలు ఉన్నాయని వినియోగదారులు అంటున్నారు. చిట్వేలి మండలం వైపు కాస్త చూడండి అధికారులారా అంటూ ప్రజలు వేడుకుంటున్నారు.

## అవినీతి తగ్గించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే "సుపరిపాలన"ప్రధాన లక్ష్యం



**పీలేరు మేజర్ న్యూస్ :** "సుపరిపాలన" పేరుతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం,సమాజానికిఆర్థికవ్యవస్థకు స్థిరత్వం తీసుకురావడం సంక్షిప్తంగా సుపరిపాలన అందించడంలో క్షేత్రస్థాయిలో భాగస్వాములైన క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జ్ లకు నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.ప్రజల అవసరాలు తీరుస్తూ, పారదర్శకంగా జవాబు దారి తనంతో సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా వ్యవహారాలను నిర్వహించే మానవ హక్కులను గౌరవిస్తూ సాగించడంలో ప్రధాన పాత్ర పోషించిన వారికి కలికిరి ఎమ్మెల్యే కార్యాలయంలో గౌరవ ప్రధంగా నియామక పత్రాలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి తగ్గించడం, సక్రమంగా ఉపయోగించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన "సుపరిపాలన" ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో పార్టీ కోసంకష్టపడిపని చేసిన ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 36మందికిసర్టిఫికెట్లుపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లురు గ్రామంలో ఘనంగా హిందూ సమ్మేళనం



**పెనగలూరు, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం ఇండ్లురు గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయం నందు జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఇస్కాన్ మందిర కార్యదర్శి పూజ శ్రీ లిలా పారాయణ దాస్ ప్రభు విచ్చేసి హైందవ ధర్మం గురించి తెలియజేస్తూ ఎందరో మహానుభావులు హిందూ ధర్మ రక్షణ కొరకు తన ప్రాణాలనుఅర్పించారని1925లోరాష్ట్రీయస్వయం సేవక్ ఏర్పాటు చేయడమైనది ఆర్ ఎస్ ఎస్ శత జయంతి వేడుకల్లో భాగంగా ఈరోజు హిందూ సమ్మేళనం జరుపుకోవడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క హిందూ ఏకమై హిందూధర్మంరక్షణకొరకుతోడ్పడాలని మనమందరం హిందూ బంధువులం, హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామరక్షని తెలియజేశారు తెలియజేశారు.

## ఉచిత వినికిడి యంత్రాలు పంపిణీ

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలో ఆది సొసైటీ ఫర్ అప్లిఫ్మెంట్ అఫ్ రూరల్ ఎకానమీ ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ భార్గవి ఉచిత వినికిడి యంత్రాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినికిడి లోపాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించలన్నారు. శబ్ద టూరిజం కాలుష్యాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆడియాలజిస్ట్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# మా భూమిని కాజేయడానికి కబ్జాదారులు కుట్రలు చేస్తున్నారు

- మాజీ సైనికుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆవేదన
- మాజీ సైనికుల ఆస్తులకు రక్షణ కల్పించాలి
- మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు డిమాండ్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పీలేరు మండలం, బోడుమలవారిపల్లికి చెందిన లేట్ చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు మాజీ సైనికుడు ఎన్.లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆస్తిని కాజేయడానికి కబ్జాదారుల కుట్రపన్నారని మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆరోపించారు. వారికి వారసత్వంగా లభించిన 1.27 ఎకరాల భూమిలో కొంత భాగం కొబ్బరి, టేకు,మామిడి చెట్లను పెంచి మిగిలిన స్థలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అయితే పీలేరుకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎన్.అమరనాథ్ రెడ్డి,రమేష్ రెడ్డి,మహేష్ గుప్తాలు వారి అనుచరులతో వారి భూమి పక్కన సర్వే నెంబర్ 658/2లో భూమిని కొనుగోలు చేశారని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.వారికి స్థలంలోకి వెళ్లేందుకు దారి కావాలని బిఎస్ఎఫ్ మాజీ సైనికుడైన గుర్రం మహేశ్వర్ రెడ్డితో ఆ విషయాన్ని అడిగించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ విషయంపై సోమవారం ది మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్న అమరనాథ్ రెడ్డి,రమేష్ రెడ్డి,మహేష్ గుప్తాలు వారి అనుచరులతో జెసిబితో వచ్చి తన భూమికి ఏర్పాటు చేసుకున్న ఫెన్సింగ్ తొలగిస్తుండగా తాను,గుర్రం మహేశ్వర్ రెడ్డితో వెళ్లిఅడ్డుకోగానేవారిఅనుచరులు తమపై విచక్షణా రహితంగా దాడి చేసి,రక్త గాయాలయ్యే విధంగా కొట్టడం జరిగిందని ఆరోపించారు.ఈ సంఘటన పైనతాముపోలీస్‌స్టేషనులోఫిర్యాదు చేశా మన్నారు. అయితే పోలీసులు తమకు న్యాయం చేయకపోగా తమపైనే ఎదురు కేసు పెట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు రియల్ ఎస్టేట్ వ్యాపారులనుంచిప్రాణాన్ని పొంచి ఉం దని,ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఈ ఫిర్యాదుపై విచారించి న్యాయంచేయాలని కోరారు.అనంతరం మదనపల్లె డివిజన్‌మాజీసైనికుల సంఘం అధ్య క్షులు కంచర్ల శ్రీనివాసులునాయుడుమాట్లాడుతూమాజీ సైనికుడికి పిత్రార్జితంగా వచ్చిన వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటే ఆ భూమిని కబ్జా చేయడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాజీ సైనికులపై దాడి చేయడం, గాయపరచడాన్నితీవ్రంగాఖండిం చారు.ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించిన విధానంపై తీవ్రంగా ఆక్షేపించారు.న్యాయం చేయాల్సిన పోలీసులే బాధితులపై ఎదురు కేసు పెట్టడంసమంజసమేనాఅని ప్రశ్నించారు. కబ్జాదారుల నుంచి ప్రాణ హాని పొంచి ఉన్నదని,ఆందోళన చెందుతున్న మాజీ సైనికులకు ప్రభుత్వం భద్రత కల్పించి,ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేయించిన్యాయం చేయాలని డిమాండ్ చేశారుగత కొంత కాలంగా పీలేరు నియోజకవర్గంలో మాజీ సైనికులపై దాడు లు కొనసాగుతూ ఉన్నాయని, వీటిని నియంత్రిం చాల్సిన పోలీసు అధికారులు ప్రేక్షకు పాత్రకు పరి మితం కావడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు.తాముసైతందేశం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ విషయాన్ని పోలీసు అధికారులు కూడా గుర్తించి బాధితుల పక్షాన నిలవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాజీ సైనికులకు ఐదు ఎకరాల వరకు వ్యవసాయ భూమిఇంటినివేశస్థలం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటే అవిఇవ్వకపోగావారసత్వంగావచ్చినభూమిని సైతం కబ్జా చేస్తున్న అడ్డుకోవాల్సిన అధికారులు స్పందించకపోవడంపట్లఆగ్రహంవ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పీలేరు నియోజ కవర్గం మాజీ సైనికుల సంఘంఅధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి,కార్యదర్శి దామోదర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి, రవీంద్రా రెడ్డి, మదనపల్లికార్యదర్శిసుబ్బ రాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి,లక్ష్మీపతి,డి.నరేంద్రలు పాల్గొన్నారు.

# వైకాపా రాష్ట్ర కార్యదర్శి పదవికి ఉదయ్ కుమార్ వన్నెతెస్తారు

– ఆ పార్టీ బీసీ విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కేశవ యాదవ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైకాపా రాష్ట్ర కార్యదర్శి పదవికి ఉదయ్ కుమార్ వన్నెతెస్తారని ఆ పార్టీ బీసీ విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మజ్జిగ కేశవయాదవ్ పేర్కొన్నారు.ఇటీవల వైఎస్సార్సీపీ అధిష్టానం మదనపల్లె జెడ్పిటీసి ఉదయ్ కుమారునిరాష్ట్రకార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది .ఇందులో భాగంగా కేశవ యాదవ్ శాలువాతో సత్కరించి ఉదయ్ కుమారుని ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా కేశవ యాదవ్ మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు,బలహీన వర్గాల పక్షపాతి అన్నారు. పదవులు కేటాయింపులో బీసీలకుప్రాధాన్యత నివ్వడం శుభసూచకమన్నారు. వైయస్సార్సీపి పార్టీ బలోపేతానికి ఉదయ్ కుమార్ విశేష కృషి చేస్తున్నారని,జెడ్.పి.టి.సిగా ప్రజలకు ఆయనఎంతోసేవ చేశారని కొనియాడారు. ఆయన సమర్థతను గుర్తించి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంహర్షణీయమన్నారు.వైకాపా సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్,రాష్ట్ర ఉదయ్ కుమార్ నేతృత్వంలో నియోజకవర్గంలో పార్టీ బలంగా తయారవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు హర్షించదగ్గ విషయం

ప్రజా ఉద్యమంతో ఘన విజయం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు, జేఏసీ నాయకులు, ఈజేఏసీ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు అలాగే అన్ని సామాజిక వర్గాలకు చెందిన నాయకులు ఐక్యంగా పోరాటం చేసి సాధించుకున్న ఈ విజయం చరిత్రలో నిలిచిపోతుంది. ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా సాగిన ఈ ఉద్యమం చివరకు ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగారు. ఈ పోరాటంలో ప్రజలతో పాటు మేము సైతం అంటూ ముందుకు వచ్చి దీక్షలో పాల్గొన్న నాతోటి మీడియా సోదరులకు, మిత్రులకు శుభాభివందనములు, గత 15 రోజులుగా నిరంతరంగా సాగిన ఉద్యమాన్ని మరింత బలంగా ముందుకు తీసుకువెళ్లాము. ముఖ్యంగా ఈ దీక్షలను ప్రతిరోజూ గోరంతను కొండంతగా మలిచి, పత్రిక, మీడియా ద్వారా ప్రభుత్వదృష్టికితీసుకువెళ్లి విజయం సాధించాం.ఈ ఉద్యమం ప్రజల ఐక్యతకు నిదర్శనంగా నిలిచి, భవిష్యత్తులో మరెన్నో ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. మంత్రి కన్నీరు పెట్టుకోవడం చాలా బాధాకరం అయినప్పటికీ మన ప్రాంత వాసులు కూడా గతంలో జరిగిన తప్పిదాలకు ఎన్నోసార్లు కన్నీటిని వరదలా పారించారు. ఆ వరద దాటికి శ్రీ కలియుగ వైకుంఠనాధుని చెంతకు చేరి పాపాలను కడిగేస్తూ ఒక మంచి సువర్ణ అధ్యాయంగా మన ముందుకి తీసుకొచ్చారు. రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలిపే అంశాన్ని ముందుకు తీసుకు వచ్చారు.మన రైల్వే కోడూరు ప్రజల యొక్క చిరకాల కోరికను న్యాయబద్ధమైన కోరికను తీర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు



రైల్వేకోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్‌కి, రైల్వే కోడూరు నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు.సోమవారం టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్షలో బొజ్జ వారి పల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బొజ్జ వారి పల్లె గ్రామస్తులుతోపాటు అనంత రాజు పేట ఎంపిటీసి బండారు మల్లికార్జున, పార్టీలకతీతంగా స్థానిక నాయకులు పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామికి గోవిందాగోవింద అని నామస్మరణతో ప్రార్థించారు

# వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న విష్ణు ఆలయాలు

– శ్రీరాముల తాత శివాలయం వద్ద భారీ ఏర్పాట్లు – విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న ఆలయాలు



**చిట్వేలి మేజర్ న్యూస్** : వైకుంఠ ఏకాదశి అంటే మనకు తెలిసిన మరో పేరు. ముక్కోటి ఏకాదశి, ఆ పర్వదినాన మహావిష్ణువు వైకుంఠ ద్వారాన్ని తెరిచి భక్తులకు దర్శనం ఇస్తాడని ప్రతి తి. శ్రీమహావిష్ణువు గరుడ వాహనారుడై ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడని విశ్వాసం. మంగళవారం, తెల్ల వారుజాము నుండి వైకుంఠ ద్వారాలు వైష్ణవ ఆల యాల్లో ఏర్పాటు చేస్తున్నారు. చిట్వేలి మండల ంలోని వరదరాజుల స్వామి, ఆలయం కేఎస్ అగ్రహారంలోని వెంకటేశ్వర స్వామి ,ఆలయం మూల రోడ్డు శ్రీరాముల తాత శివాలయం వద్ద ఇప్పటికే విద్యుత్ కాంతులతో ప్రధాన రహదారి చెక్కభజన బృందం ఏర్పాట్లు భారీ అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే మోక్షం లేరుతుందని భక్తుల నమ్మకం. శ్రీమహావిష్ణువుని వైకుంఠ ద్వారం వద్ద దర్శించుకున్న వారు రాక్షస సమూహానికి శాప వినోచనం కలిగిందట అప్పటి నుంచి ఎవరైతే వైకుంఠ ద్వారాన్ని పోలిన ఉత్తర ద్వారం ద్వారా శ్రీమహావిష్ణువును దర్శించు కుంటారో వారికి తమలాగే మోక్షం కలగాలని ఆ మధు కైట భలనే రాక్షస సమూహం కోరు కోవడంతో ఉత్తర ద్వారా దర్శనానికి ప్రాధాన్యత సంచరించుకుందట అని పురాణాలలోతెలుపబడిందని అంటున్నారు. విశే షంగా ఆలయాలకు భక్తులు చేరుకోవడం వైకుంఠ ద్వార దర్శనం ద్వారా సకల పాపాలు తొలగి వైకుంఠ వాసుని దర్శనం ప్రాప్తిస్తే అంతా మంచి జరుగుతుందని ప్రజల భక్తుల ప్రగాఢ నమ్మకంతో ఈ పర్వదినాన్ని జరుపుకుంటారు. ప్రధానంగా ఎంతో విశిష్టత కలిగిన ఆలయాలు చిట్వేలి మం డలంలో ఉండడంతో ఘర్షణ భాగ్యానికి ఆయా ఆలయాల నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



# రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపుకి ఎంపికైన డా. కె.అపర్ణ



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి మండలం స్థానిక జెఎన్‌టియూ ఏ ఇంజనీరింగ్ కలశాలలో విధులు నిర్వహిస్తున్న ఈ సి ఈ విభాగాధిపతి మరియు జాతీయ సేవ పథకం అధికారి డా" కె. అపర్ణ జనవరిలో ఢిల్లీలో నిర్వహించే ప్రతిష్ఠాత్మకమైన పెరేడ్ క్యాంప్‌కు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి 18 మంది విద్యార్థులు కంటెంజెంట్ లీడర్‌గా డా " కె. అపర్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డా" కె అపర్ణ మాట్లాడుతూ జనవరి 1 నుండి జనవరి 26 వరకు ఢిల్లీ లో జరగ బోయే రిపబ్లిక్ పెరేడ్ క్యాంపు కొరకు విద్యార్థులు శిక్షణలో పాల్గొని జనవరి 26న రాజ్పుత్ నందు జరిగే పెరేడ్ క్యాంపు లో పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి మరియు తదితర ప్రముఖులను సైతం కలిసే అవకాశం ఉంటుందని తెలిపారు. జెఎన్‌టియూ ఏ విశ్వవిద్యాలయం చరిత్రలో నే మొట్ట మొదటి సారి జాతీయ సేవ పథకం కార్యక్రమ అధికారి డా కె అపర్ణ ఎంపికవ్వడం పట్ల జెఎన్‌టియూ ఏ విశ్వ విద్యాలయంఉపకులపతి ఆచార్య సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య , జేఎన్టీయూఏ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శారద, జెఎన్‌టియూ ఏ ఇంజనీరింగ్ కలశాల కలికిరి ప్రిన్సిపాల్ ఆచార్య వెంకటేశ్వర రావు వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య రమణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# శివ భక్తులతో కిటకిటలాడిన మల్లయ్య కొండ..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండ మహాశివుని దర్శనానికి సోమవారం భక్తులు పోటెత్తారు. శివ భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉదయం నుండి భక్తులు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేట్ వాహనాలు, కాలినడకన కొండకు చేరుకొని శివాలయంలో స్వామికి అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వాములు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు,ధూపదీపనైవేద్యాలుసమర్పించారు. అదేవిధంగా వెలుగు మల్లమ్మ, గౌరీ మాత ఆలయం, వీరన్నగవి, భాగీరథి, ఎలకతీర్థం లలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులకు ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# ఈ జేఏసీ అధ్యక్షులు ముత్యాల పెంచలయ్యను సన్మానించిన జేఏసీ

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు, తిరుపతి జిల్లాల్లో విలీనం చేయాలనే ప్రజల ఆకాంక్షకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత 17 రోజులుగా రైల్వేకోడూరు జేఏసీ ఈ జెఏసీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలు, రిలే నిరాహార దీక్షల ఫలితంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విజయాన్ని సాధించినందుకు జేఏసీ నాయకులు, ఈజేఏసీ అధ్యక్షులు, విద్యార్థిని విద్యార్థులు, సామాజిక వర్గాల నాయకులు ఐక్యంగా పోరాటం చేశారు. ఈ జేఏసీ అధ్యక్షుడు ముత్యాల పెం చలయ్య మాట్లాడుతూ ఈ ఉద్యమానికి సహకారం అందించిన జేఏసీ నాయకులు, పాఠశాలల,



కళాశాలల యాజమాన్యం, మీడియా సోదరులకు కృతజ్ఞతలుతెలిపారు. ప్రజలఆకాంక్షలకు ప్రతీకంగా సాగిన ఈ ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీనాయకులు తాతంశెట్టి నాగేంద్ర, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, సిహెచ్ రమేష్ బాబు, మందల నాగేంద్ర, ముత్యాల కిషోర్, నాగోలు అమర్నాథ్, మల్లెం హేమంత్ కుమార్, జర్నలిస్ట్ రంగనాథ్, కోడూరు సర్పంచ్ శివయ్య, ఉత్తరాది శివకుమార్, సతీష్, వీరేంద్ర, పిసిఎన్ బ్రదర్స్, రైల్వే కోడూరు పెద్దమనుషులు. ఎడ్యుకేషనల్ జేఏసీసభ్యులకు ముత్యాల పెంచలయ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎస్ ఎన్ శ్రీనివాసులు, నరసింహారెడ్డి, కుమార్, తులసి, గోపీనాథ్, ప్రదీప్, చంగల్ రాజు, వర్మ, రాజశేఖర్, శ్రీనివాసరాజు, యువరాజు, నరేష్, శ్రీ వర్ధన్, కుమార్, అనంతరం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌నారాచంద్రబాబునాయుడుకి, డిప్యూటీ పవన్ కళ్యాణ్ కి, వారి మంత్రివర్గ నిర్ణయాన్ని స్వాగతిస్తూ జేఏసీ ,ఈ జెఏసి రైల్వే కోడూరు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాయచోటీని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి

– పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలని కోరుతూ పిడిఎస్ యు ఆధ్వ ర్యంలో రాయచోటి పట్టణంలో సోమవారం మాసాపేట ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని అన్ని ప్రాంతాలకు పరిపాలన రవాణా సులభతరం అవుతుందని, మదనపల్లె జిల్లా ప్రకటించారని, మంత్రివర్గ ఆమోదం తెలపడం బాధాకరమని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. 2024 లో సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి రాయచోటికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయచోటిని అన్నమయ్య జిల్లాగా కొనసాగిస్తామని వేలాది మంది ప్రజల ముందు హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు. అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న రాయచోటి ప్రాంతం తీవ్ర కరువు పీడత ప్రాంతమని కరువుతో తీవ్రత కారణంగా ఇతర ప్రాంతాలకు ప్రధానంగా యువత వలసలు వెళుతున్నారన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పునరాలోచన చేసి అన్న మయ్య జిల్లాను రాయచోటి కేంద్రంగానే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాయచోటి నియో జకవర్గం నాయకులు సుబ్బయ్య, బాబ్జాన్, మురళి, మధు, హనుమంతరావు , మన్సూర్, సలీం, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# గ్రామాలలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికే రీ – సర్వే

– పోతపోలు పంచాయతీలో రైతులకు అవగాహన

– టిడిపి రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రీ–సర్వే ప్రాజెక్ట్‌లో భాగంగా పోతపోలు గ్రామంలో రీ–సర్వే ఉప తహసిల్దార్ మరియు మండల సర్వేయర్ వారి ఆధ్వర్యంలో సోమవారం రీ–సర్వే అవగాహన ర్యాలీతో పాటు గ్రామసభను నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లా డుతూరైతులందరూరీ–సర్వేప్రక్రియకు సంపూర్ణ సహకారం అందించాలని, భూములకు సంబంధించిన మ్యుటేషన్‌లు ఏవైనా ఉంటే వాటిని ఎఫ్ పోలర్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే రీ–సర్వే బృందాలు రైతులవద్దకేవచ్చిభూముల కొలతలు నిర్వహిస్తాయని,అందువల్ల ఈ అవకా శాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రీ–సర్వే ఉప తహసిల్దార్ మౌలా,మండల సర్వేయర్ సుబ్రమణ్యం,వీఆర్వో నారాయణ,మాజీ ఎంపీపీ జీకే వెంకటరమణ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సుదీల్లా సుధాకర్,ఉమ్మడి చిత్తూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్,గ్రామ పంచాయతీ అధ్యక్షుడు కేశవ,సీనియర్ నాయకులు వెంకటరమణ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నూతనంగా ఏర్పాటైన మదనపల్లి జిల్లాకు పరిశ్రమలు తీసుకురండి

– కర్ణాటక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్‌కి విన్నపం – జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయల్ గణి వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కర్ణాటక సరిహద్దులో ఉన్న మదనపల్లి పట్టణానికి బ్రిటిష్ కాలంలోనే ఎంతో చరిత్ర ఉందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయల్ గణి పేర్కొ న్నారు. సోమవారం బెంగళూరు నగరంలోని, హెబ్బాలలో ఓ ఫైవ్ స్టార్ హొటల్లో జరిగిన సమావేశంలో కర్ణాటక రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇదే కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయల్ గణి బెంగళూరు నగర చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోమల వాసుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరూ కొం తసేపు రాజకీయ అంశాలపై మాట్లాడుకు న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన విధులను చక్కగా నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేష్ కొనియాడారు. ఈ సందర్భంగా రాయల్ గణి కొత్తగా ఏర్పాటయిన మదనపల్లి జిల్లా గురించి ప్రస్తావించారు. కర్ణాటక సరిహద్దులో ఉన్న మదనపల్లి పట్టణానికి పరిశ్రమలు తీసుకు రావాలని విన్నవించారు. బెంగళూరుకు సమీపంలో ఉన్న మదనపల్లె పరిశ్రమల ఏర్పాటుకు చక్కని వేదికని తెలిపారు. మదనపల్లి పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు రాయల్ గణి వెల్లడించారు.



# వాడి వేడిగా సర్వ సభ్య సమావేశం

■ పని చేయని వారు వేరే మండలాలకు వెళ్లొచ్చు.. ■ మండల అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారులు పని చేయాలి..



**నందలూరు మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధి ప్రధాన ఎజెండా అధికారులు పని చేయాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ఎంపిడిఓ కార్యాలయం లో గల సభా భవనం నందు సోమవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశం ఆయన ముఖ్య అతిథిగా హాజరైన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల లో ఉన్న ప్రతి అధికారి తన భాద్యతగా తన విధులు నిర్వర్తించాలని అని అన్నారు. కొంత మంది అధికారులు నామమాత్రంగా వచ్చామా వెళ్ళమా అన్న రీతిలో ఉన్నారని ఆలాంటి అధికారులు ఈ మండలానికి అవసరం లేదని అన్నారు. గత సమావేశం లో మినిట్స్ బుక్ లో జరగవలసిన పనులను ఇచ్చిన అధికారులు వాయిదా వేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. నిధులు ఉన్న అభివృద్ధికి అధికారులు అడ్డంకి అవ్వడం చాలా దారుణం అని అన్నారు. అలాగే వసతి గృహాలో ఉండే పిల్లలకు సరైన భోజన వసతి కల్పించడం లో విఫలం చెందారు అని వార్డన్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని శాఖ ల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంది ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు అందేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే వచ్చేది రబీ సీజన్ కావున రైతులు వారి నాట్లు వేసే అవకాశం ఉంది, వారికి అవసరం అయినా యూరియా, పాస్పెట్ వంటివి అందేలా చూడాలని వ్యవసాయ అధికారికి సూచనలు జారీ చేశారు. ఈకార్యక్రమంలోమండలఉపాధ్యక్షులు నాయణ పల్లి అనుదీప్, తుమ్మల భావన , కో ఆప్షన్ సభ్యులు పఠాన్ కరిమల్లా ఖాన్, ఎంపీ టీసీ లు, సర్పంచ్‌లు , తహసిల్దార్ ఆమరేశ్వరి , ఎంపీడీవో ప్రసాద్,మండలఅధికారులు,సచివాలయ సిబ్బంది, పోలీస్ శాఖ,ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దమండ్యం ఎస్.ఐని సన్మానించిన కూటమి నేతలు

శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలని విజ్ఞప్తి





**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం ఎస్.ఐగా శ్రావణి ఇటీవల బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో సోమవారం మండలంలోని కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.మండల టీడీపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ,బిక్కా మధుకర్ యాదవ్,నారా శ్రీనివాసులు, బాలసుబ్ర హ్మణ్యం ,ప్రకాష్ రెడ్డి,శ్రీకర్ రెడ్డి,రెడ్డి బాషా,సిబ్యాల రమేష్,అక్బర్ తదితరులు ఎస్.ఐకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్‌శాఖకుకూటమినేతలుసహాయ, సహకారాలు అందిస్తారన్నారు.అనంతరం ఎస్.ఐ శ్రావణి మాట్లాడుతూ పల్లెల్లో ప్రశాంతమైన వాతావరణం కలిగించేందుకు కృషి చేస్తామన్నారు.ప్రజలు గొడవలు,అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు.ఇతర రాష్ట్రాల మద్యం తరలింపు, విక్రయాలు,నాటుసారా తయారీ విక్రయాలు,కోడి పందెములు,జూదంవంటికార్యకలాపాలు చట్టరీత్యా నేరమన్నారు.వీటిని అరికట్టడానికి గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. మండలంలోప్రశాంతమైనవాతావరణం నెలకొల్పడానికి అందరూ సహకరించాలని ఆమె కోరారు.

# జిల్లా కేంద్రం మార్పుకు నిరసనగా కౌన్సిలర్ పదవులకు రాజీనామా



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని తొలగిస్తూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ రాయచో టిలో నిరసనలు ఉధృత మయ్యాయి. జిల్లా కేంద్రం ను రాయచోటి నుండి మదనపల్లికు మారుస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతి రేకంగా ప్రజాప్రతి నిధులు రాజీనామాల బాటపట్టారు . రాయచోటి పట్టణానికి చెందిన 22వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పో లంరెడ్డి దశదరామిరెడ్డి, 15 వ వార్డు కౌన్సిలర్ పోలం రెడ్డి విజయమ్మలు జిల్లా కేంద్రం మార్పుకు నిరసనగా సోమవారం తమ కౌన్సిలర్ పదవులకు రాజీనామాలు చేశారు. తమ రాజీనామాలను వారు రాయచోటి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ రవిరెడ్డికి అధికారికంగా సమర్పించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి, విజయమ్మలు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాయచోటి అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని అన్న మయ్య జిల్లా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రం ఏర్పా టైన తర్వాత గత మూడు సంవత్సరాలుగా రాయచోటి పట్టణం పరిపాలన, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవ కాశాలు తదితర రంగాల్లో అప్పటి ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికారపార్టీ నేతలు తమ రాజకీయ ప్రయోజనాల కోసంజిల్లాకేంద్రంగాఉన్నరాయచోటిని తొలగిం చాలనే ప్రయత్నం దారుణ మని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇదిరాయచోటి ప్రజల ఆత్మాభిమా నాన్ని దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమిప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించి, అన్నమయ్యజిల్లాకేంద్రంగా రాయచోటిని యథా విధిగాకొనసాగించాలనిప్రభుత్వాన్నివారు డిమాండ్ చేశారు.జిల్లాకేంద్రంమార్పు నిర్ణయాన్ని వ్యతిరే కిస్తూమరికొందరు ప్రజాప్రతినిధులు, రాజీనామాల ప్రకటనకు సిద్ధమవు తున్నట్లు సమాచారం.



# ప్రభుత్వ వైద్యం మీద నమ్మకం కలిగేలా సేవలు అందించాలి

– డిసిహెచ్ఎస్ డాక్టర్ లక్ష్మీప్రసాద్

**కలికిరి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్యం మీద నమ్మకంకలిగేలాసేవలుఅందించాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ కోరారు. కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం ను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి కొత్త భవనం మాత శిశు రక్షణ కోసం అని, ఓపిడి బ్లాక్, వార్డులు ను పాత ఆసుపత్రి భవనం లోకి వీలైనంత తొందర్లో మార్చమని ఆదేశించారు. ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రి ల మీద నమ్మకం కలిగేలా సేవలు అందించాలని చెప్పారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు.ఆసుపత్రి సిబ్బంది ఎవరైనా లంచం అడిగితేవెంటనేవైద్యాధికారి దృష్టికి తీసుకురావాలని లేదా వారి దృష్టి కి తీసుకరావాలని సూచిం చారు. మందులన్నీ అందుబాటులో ఉంచాలన్నారు. పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సానిటేషన్ సిబ్బందికి సూచించారు.ఓపి, ఐపీ, డెలివరీలు, ఈ హెచ్ ఆర్, ఎన్టీఆర్ వైద్యసేవ, అభ, ఎఫ్ ఆర్ ఎస్, ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ మరియు డైట్ రికా ర్డులను తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ఎన్టీఆర్‌వైద్యసేవను మెరుగుపరచమని ఆదేశిం చారు.కొత్త భవనం లో మాత శిశు వైద్య సేవ లు,ఎక్స్ రే,ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాత భవనం రెనోవేషన్ లో ఉండటం వల్ల తాత్కాలికంగా ఓపి, ఐపీ సేవలు కొత్త భవనంలో కొనసాగిస్తున్నామని, 2 లేదా 3 రోజుల్లో పాత భవనం లోకి వార్డులను మార్చమని వైద్యాధికారిని ఆదేశించారు ,పాము కాటుకు, కుక్క కాటుకి సంబంధించన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హార్ట్ ఎటాక్ కి సంబంధించిన నలభై వేల విలువ చేసే



టెనెక్టప్లేస్ ఇంజెక్షన్ అందుబాటులో ఉందని గుండె నొప్పి వచ్చినప్పుడు ఈసీజీ తీసుకొని అవసరమైతే వైద్యులు ఆ ఇంజెక్షన్ ఇస్తారని, ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధి కారి డాక్టర్ వై పవన్ కుమార్, డాక్టర్ శశికుమార్ రాజు,డాక్టర్ ఆశాలత, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ అన్వేష్, ఇంచార్జ్ హెడ్ సిస్టర్ వనజమ్మ, ఫార్మసిస్ట్ నవీన, రేడియోగ్రాఫర్ వెంకటరమణ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు



**నందలూరు మేజర్‌న్యూస్:** స్వర్ణంద్రా మదర్ ల్యాండ్ విక్టరీ స్కాట్ గ్రూప్ 27వ వార్షికోత్సవము పురస్కరించుకొని మండల స్థాయిలో క్రీడాపోటీలు నిర్వ హించడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షుడు వేపగుంట సాంరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా రాజంపేట శాసన సభ్యులు అకేపాటి అమర్నాథ్ రెడ్డి , నందలూరు మండల ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలు పాల్గొనీ క్రిడా పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలు జిల్లా పరిషత్ క్రీడా మైదానం నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు అతిధితులుగా మండల ఉపాధ్యక్షులు నాయనపల్లి అనుదీప్, తమ్మల భావన శ్రీధర్, సర్పంచ్ గీతాలనరసింహరెడ్డి ,హెడ్ మాస్టర్ జడ్పీ హైస్కూల్ శ్రీనివాసులు వైఎస్ఆర్సీపీ యూత్ ప్రధాన కార్యదర్శి పునగాని గునా యాదవ్, కమిటీ సభ్యులు అరుణ్ యాదవ్, అభిషిక్,జస్వంత్, నరసింహ సాయి, అమృత రాజ్, సౌందర్యరాజ్, రూపేష్, చందు, కుట్టి. జయకుమార్ మునగ్గు స్కాట్ సభ్యులు పాల్గొన్నారు



# మోడల్ స్కూల్‌కు సకల సదుపాయాలు




**సంబేపల్లి,మేజర్‌న్యూస్;** సంబేపల్లిలోని ఆదర్శ పాఠశాలను పీఎం శ్రీ పాఠశాలగా ఎంపిక అవ్వడంతో పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు లభిస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ సోమవారం తెలిపారు. సంబేపల్లి ఆదర్శ పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా ఎంపికైన విషయం విదితమే.ఈ పథకం విద్యార్థులకు ఆనందదాయకమైన వాతావరణంలో, అందరికి సమానమైన ఉత్తమ విద్యను అందించడం పాఠశాల కు అవసం మైన మౌలిక సదుపాయాల రూపకల్పన, విద్య నాణ్యతను మెరుగుపరచుట ధ్యేయంగా పనిచేస్తుంది అన్నారు. ఈ పథకం ద్వారా పాఠశాలలో సైన్స్ లాబ్‌లు, లైబ్రరీలు, ఐసి ట సౌకర్యాలు, మరియు వృత్తి విద్యా లాబ్‌లు,సమగ్ర అభివృద్ధి, క్రీడలు మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులుకౌమారదశ లోని విద్యార్థులకు కౌన్సెలింగ్ మొదలైన ప్రయోజనాలు ఉంటాయన్నారు. విద్యార్థులకు ఐ డి కార్డులను ఉచితంగా పంపిణీ చేయడం చాలా ఆనందం గా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# రాజంపేట మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన బీజేపీ నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ

**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ అన్నారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణ ను సోమవారం ఆయన చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించారు. అనంతరం శ్రీశైలం దేవస్థానం ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని, రాజం పేట మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా మురికి కాలువలు, రోడ్లు అనేక వీధుల్లో చెత్తాచెదారం రోడ్లపైనే వేయడం జరుగుతుందని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాలిటీ సమ స్యలపై కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వి. వినయ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, జయ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయం

### – ఈఓతో కలిసి కమిటీ సభ్యుల ఏర్పాట్లు పర్యవేక్షణ – ఆలయ కమిటీ చైర్మన్ గంగారపు నవీన్ కుమార్ చౌదరి స్పష్టం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీ ప్రసన్నవెంకటరమణ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్బంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టు కొని ప్రత్యేక ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ గంగారపు నవీన్ కుమార్ చౌదరి తెలిపారు.సోమవారం ఆలయంలోకమిటీ సభ్యులు,కార్య నిర్వాహణ అధికారి,సిబ్బందితో కలిసి ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.నేడు ఉదయం రెండున్నర గంటల నుంచి రాత్రి వరకు భక్తులు స్వామి వారిని దర్శించు కోవటానికి విస్తృత ఏర్పాట్లు చేయడంతోపాటు వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని శోభాయమానంగా అలం కరించారు.అలాగే భక్తుల రద్దీని దృష్టిలో ఉం చుకునిఎలాంటిసంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక భద్రత కోసం పోలీసు వారిని కోరడం



జరిగిందన్నారు.శ్రీ ప్రసన్న వేంకటరమణ స్వామి దేవస్థానముధర్మకర్తలమండలి సభ్యులు డి.భాస్కర్, కె.మల్లిక,వి.అజయ్ పండిట్, కె.శ్రీరాములు, టి.మంజునాథ, వి.మారుతి, ఎస్.నాగమణి, బి.బుజ్జమ్మ, కె.రాజేష్, ఎం.ఉష, ఏ.ఆర్. గోవర్ధన్ బట్టార్ లతోపాటు,కార్యనిర్వహణ అధికారితో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగు తుందనిస్పష్టం చేశారు.కావున భక్తాదులు శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా చలువ పం దిళ్ళు,క్యూలైన్లు,బారికేడ్లుఏర్పాటుచేశా మన్నారు. కాగా అన్ని రోజుల్లో భక్తులు తూర్పు ద్వారం ద్వారా గర్భాలయంలోకి వెళ్తారని కానీ వైకుంఠ ఏకాదశి రోజున మాత్రం దేవాలయానికి ఉత్తర దిశలో ఉన్న వైకుంఠ ద్వారం గుండా వెళ్లి స్వామివారిని దర్శిం చుకోవడాన్నే ఉత్తర ద్వార దర్శనం అంటారని గుర్తు చేశారు.ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శించుకున్న వారికి పునర్జన్మ ఉండదని,మోక్షం లభిస్తుందనిభక్తులనమ్మకమని గుర్తుచేశారు.కావున శ్రీవారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించు కోవడం అత్యంత పుణ్యప్రదంగా భావిస్తారని తెలిపారు.

# ఎంఆర్పీఎస్,ఎంఎస్పీలో చురుకైన నాయకుడు నరేంద్ర బాబు

### – జాతీయ నేతగా ఎదగడమే ఆయన సమర్ధతకు నిదర్శనం – పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పసుపులేటి చలపతి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :**
ఎంఆర్పీఎస్,ఎంఎస్పీలో సొట్ట నరేంద్ర బాబు చురుకైన నేత అని,జాతీయ నేతగా ఎదగడమే ఆయన సమర్ధతకు నిదర్శనమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రశంసిం చారు.ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం నాయకులు ఆరేటి వాసు ఆధ్వర్యంలో బెంగళూరు రోడ్డులోని కాలనీ గేటు నందు ఎంఎస్పీ జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు పసుపులేటి చలపతి హాజరై నరేంద్ర బాబును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా



సర్పంచ్ చలపతి మాట్లాడుతూ సామాన్య కుటుం బంలో జన్మించిన నరేంద్రబాబు జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేకమైన గౌరవం,గుర్తింపు రావడానికి ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కృషి ఎంతో ఉందన్నారు.కార్యకర్త స్థాయి నుండి నాయకుడి ఎదగడానికి ఆదరించడం ,ప్రోత్సహిం చడం,సామాజిక,రాజకీయ ఓనమాలు దిద్ధించి ఈ స్థాయికి తీసుకొచ్చారన్నారు.ఎమ్మార్పీఎస్ బలోపే తానికి,ఏబిసిడి వర్గీకరణ సాధనలో నరేంద్రబాబు క్రియాశీలక పాత్ర పోషించాలని కొనియాడారు. మదనపల్లి నుండి ఒక పార్టీకి జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగడం గర్వకారణమ న్నారు. సమాజ హితం కోసం పనిచేసే నరేంద్రబాబు భవి ష్యత్తులోరాజకీయంగా ఉన్నత పదవులు అలంకరిం చాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన వ్యవస్థాపకుడు (బివైఎస్) పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

### – బీసీ జనగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి – బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : బీసీ కులగణన చేపట్టి,బీసీ జనగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన బీసీ ప్రతిఘటన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీచందు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.బీసీ కులాల ధామాషా ప్రకారం విద్య,ఉద్యోగ, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.కాక కాలేల్కర్,బి.పి మండల్,మురళీధర్ రావు కమిషన్ సిఫార్సులు 52 శాతం పైగా బీసీలకు వాటా రావాలని రిపోర్ట్స్ ఉన్నా ఇంతవరకు అమలు జరగకపోవడం రాజకీయ కుట్రలో భాగమేనని విచారం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్,రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రాజ్యాంగ ఆమోదాలు ఎదురు చూస్తున్నప్పటికీ,



అడ్డంకులు కొనసాగుతున్నప్పటికీ, బీసీలను రక్షించడానికి రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక కార్య నిర్వాహక చర్య సాధ్యమని,పక్క రాష్ట్రాల తెగింపు చూసి ఏపీలో కూటమి ప్రభుత్వం బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని హితవు పలికారు. కేంద్రంలో పెండింగులో ఉన్న బీసీ బిల్లులను పరిష్కరించే దిశగా కృషి చేయాలని,ఈ కీలకమైన సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలకు వెళ్లడం వల్ల 56 శాతం బీసీలకు సామాజిక న్యాయం కొరవడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ పి. శ్రీని వాసులు,సిపిఐ నాయకులు సాంబ, ఏఐటీ యూసీ ముబారక్,వాల్మీకి సంఘం పులి శ్రీని వాసులు, వడ్డెర సంఘం కృష్ణయ్య,బీసీ ఆటో యూని యన్‌నాయకులు,రాఘవేంద్ర యాదవ్, విద్యార్థి సంఘం నాయకుడు ఉత్తన్న,రజక సంఘం నాయ కులు ఎస్కే రెడ్డెప్ప,మైనార్టీ నాయకులు ఇస్మా యిల్,పౌరహక్కుల సంఘం నాయకుడు నాగేశ్వర రావు,బహుజనసేన నాయ కులు జయ శంకర్, భాను ప్రకాష్,మావిళ్ల వెంకటేష్,సొట్ట రెడ్డి శేఖర్, కుప్పంశివకుమార్,గాందీపురం లారా, పెద్దఎత్తున మహిళా నాయకులు పాల్గొన్నారు.

# అన్నమయ్య పేరును ఊరు ఊరు తిప్పుకుంటూ మదనపల్లిలో పెట్టండి- జేఏసీ నాయకులు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేటను అన్నమయ్యను ఊరు ఊరు తిప్పుకుంటూ గ్రామ గ్రామాలు తిప్పుకుంటూ మదనపల్లిలో తీసుకెళ్లి కూటమి ప్రభుత్వం పెట్టడం రాజంపేట ప్రజలు ఎప్పటికీ క్షమించరు అని జేఏసీ నాయకులు సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు తప్పులు చేస్తే సరిదిద్దు తారు అని రాజంపేట ప్రజలు ఆశగా ఎదురుచూశారు. రాజంపేట డివిజన్ ను చిన్నభిన్నం చేస్తూ మీరు తీసుకున్నటువంటి నిర్ణయం రాజంపేట ప్రజలు ఎప్పటికీ క్షమించరని అని అన్నారు అలాగే రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ , రాజంపేట, కోడూరు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ కూడా అన్నదమ్ములగా రాజకీయంగా సహకారాలతో కోడూరు ,రాజంపేట ఎంతో అనుబంధం కలదు, అటువంటి ప్రాంతంలో నిర్వీర్యం చేయడంతప్పు చేశారు రాజంపేట ప్రజలు నిర్ణయాలు బాధించాయి.రాజంపేట ప్రజలకు జేఏసీ ఇచ్చేటువంటి పిలుపుకు స్పం దించి, స్వచ్ఛందంగా ర్యాలీకి ,, బంద్ కుసహకరించిన ప్రజలకు అన్ని రాజకీయ పార్టీలకు, మీడియా మిత్రులకు, పోలీస్ అధికారులకు, కార్మికులకు కర్షకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాజంపేట పూర్వ వైభవం తీసుకురావడానికి కడప జిల్లాలో కలపడానికి విశేష కృషి చేసిన జేఏసీ సభ్యులు సాధించిన విజయం గా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.